రోడ్డుపైనే మిర్చి అమ్మకాలు

- కనీస వసతులు లేక రైతులు, వ్యాపారుల ఇబ్బందులు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు

రోడ్డు పక్కన మిర్చి విక్రయిస్తున్న వ్యాపారులు

మెట్‌పల్లి, మే 15: పట్టణంలో ప్రతి మంగళవారం జరిగే వార సంతలో ఎండు మిర్చి క్రయ, విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. మెట్‌పల్లి పరిసర గ్రామాలతో పాటు మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రుద్రంగి, చందుర్తి, నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ తదితర ప్రాంతాల నుంచి రైతులు ఎండు మిర్చిని తీసుకువచ్చి విక్రయిస్తుంటారు. రైతులతో పాటు చిరు వ్యాపారులు సైతం ఇక్కడ మిర్చి అమ్మకాలు సాగిస్తుంటారు. అయితే, ప్రత్యేకంగా మార్కెట్, ఇతర వసతులు లేకపోవడంతో వెంకట్రావుపేట సమీపంలో 63వ జాతీయ రహదారి పక్కన కూర్చొని మిర్చి క్రయ, విక్రయాలు చేపడుతున్నారు. అసలే మండుతున్న ఎండలు, ఆ పై మిర్చి నుంచి వెలువడే ఘాటు వాసన (కుముటు)తో జాతీయ రహదారిపై వచ్చిపోయే వాహనచోదకులు, ప్రయాణికులు, రైతులు, వ్యాపారులు, కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్‌కు సంబంధించి తైబజార్ రుసుం మాత్రం మిర్చి విక్రయదారుల నుంచి వసూలు చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి ఎండు మిర్చి క్రయ, విక్రయాల కోసం పట్టణంలో అనువైన స్థలాన్ని కేటాయించి, వసతులు కల్పించాలని రైతులు, వ్యాపారులు కోరుతున్నారు.

డిగ్రీలో ప్రవేశాల కోసం 'దోస్త్'

- మే 6 నుంచి ప్రారంభమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు
- ఈనెల 20 నుంచి వెబ్ ఆప్షన్లు పెట్టుకునే చాన్స్
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కళాశాలల్లో సలహా, సహాయక కేంద్రాలు

కరీంనగర్ కమాన్‌చౌరస్తా, మే 15 : డిగ్రీ విద్యార్థుల ప్రవేశాల కోసం ప్రభుత్వం, ఉన్నత విద్యామండలి ఇటీవల దోస్త్ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా, మే 6వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు విద్యార్థులకు అవకాశం కల్పించారు. ఈ క్రమంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, యూనివర్సిటీలకు అనుబంధంగా ఉన్న కళాశాలల్లో సలహా, సహాయక కేంద్రాలు ఏర్పాటు చేసి విద్యార్థుల సందేహాలు నివృత్తి చేస్తున్నారు. ఇందులో సీట్లను మూడు విడతల్లో భర్తీ చేయనుండగా, బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీబీఎం కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నారు.

ముఖ్యమైన తేదీలు

మొదటి దశ రిజిస్ట్రేషన్ : మే 6 నుంచి 25 వరకు
వెబ్ ఆప్షన్ల నమోదు : మే 20 నుంచి
సీట్ల కేటాయింపు : జూన్ 6
రెండో దశ రిజిస్ట్రేషన్ : జూన్ 6 నుంచి 13 వరకు
వెబ్ ఆప్షన్ల నమోదు : జూన్ 6 నుంచి 14వ తేదీ వరకు
సీట్ల కేటాయింపు : జూన్ 18
మూడో దశ రిజిస్ట్రేషన్లు : జూన్ 19 నుంచి జూన్ 25 వరకు
వెబ్ ఆప్షన్ల నమోదు : జూన్ 19 నుంచి 26 వరకు
సీట్ల కేటాయింపు : జూన్ 29

సులువుగా రిజిస్ట్రేషన్..

దోస్త్ ద్వారా రిజిస్ట్రేషన్ కోసం విద్యార్థులు ముందుగానే తమ ఆధార్‌కు ఫోన్ నంబర్ లింక్ చేసుకుని పెట్టుకుంటే సరిపోతుంది. టీ- యాప్ ద్వారా https://dost.cgg.gov.in విద్యార్థులు లాగిన్ కాగానే వారికి దోస్త్ ఐడీ, పిన్ నంబరు వస్తుంది. వీటిని ఉపయోగించి దరఖాస్తు పూర్తి చేసుకోవాలి. ఇందులో కోర్సులు, కళాశాలల వారీగా ప్రాధాన్యత క్రమంలో వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. కోరుకున్న కళాశాలలో సీటు వస్తే సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా కన్ఫర్మేషన్ చేసుకోవాలి. ఏ దశ కౌన్సెలింగ్‌లో అయినా సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా ఎంపిక చేసుకున్న కళాశాలకు వెళ్లి ధ్రువీకరణ పత్రాలు అందజేసి, ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటీల్లో అవకాశం..

'దోస్త్' లాగిన్‌తో ఆన్‌లైన్ ఫాం నింపే క్రమంలో రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల వివరాలను చూసుకోవచ్చు. తమకు నచ్చిన, అందుబాటులో ఉండే యూనివర్సిటీలో దానికి అనుసంధానంగా ఉన్న కళాశాలలో ప్రవేశం సులువుగా పొందవచ్చు.

మొబైల్ యాప్ ద్వారా నమోదు

- విద్యార్థి హాల్ టికెట్, పుట్టిన తేదీ, ఆధార్, మొబైల్ నంబర్లు, ఇతర వివరాలు (అభ్యర్థి పేరు, తండ్రి, తల్లి పేరు, లింగం, అభ్యర్థి ఫొటోగ్రాఫ్) నమోదు చేయాలి. అన్నీ సవ్యంగా ఉన్నట్లు ధ్రువీకరణ అయితే దోస్త్ ఐడీ సమాచారం వస్తుంది.
- ఎస్ఎంఎస్, యాప్ ద్వారా దోస్త్ రిఫరెన్స్ ఐడీ, పిన్ సమాచారం అందుతుంది.
- ఆ తర్వాత దోస్త్ ఆన్‌లైన్ వెబ్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్, వెబ్ ఎంపికలను ఉపయోగించుకుని తదుపరి ప్రక్రియ కోసం వెళ్లవచ్చు.
- రిజిస్ట్రేషన్ రుసుం ₹200 చెల్లించడం ద్వారా దోస్త్‌లో రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది. తదుపరి దోస్త్ ఐడీ పొందుతారు.
- రిజిస్ట్రేషన్ తర్వాత విద్యార్థులకు దోస్త్ ఐడీ, పిన్ వస్తుంది.
- ప్రవేశ ప్రక్రియ ముగిసే వరకు దోస్త్ ఐడీ, పిన్‌ను జాగ్రత్తగా, గోప్యంగా ఉంచాలి.
- దరఖాస్తు ఫారం తెరవడానికి దోస్త్ ఐడీ, పిన్, పాస్‌వర్డ్‌ను ఉపయోగించి లాగిన్ కావాలి.
- దరఖాస్తు ఫారం నింపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఒక్కసారి వివరాలు ఇచ్చిన తర్వాత దానిని సవరించుకునే అవకాశం ఉండదు. తర్వాత విద్యార్థులు తమకు నచ్చిన కాలేజీలు/కోర్సులను ప్రాధాన్యతా క్రమంలో ఎంచుకోవడం కోసం వెబ్ ఎంపిక చేసుకోవాలి. కాలేజీ, కోర్సు ప్రాధాన్యతలను ఇచ్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే వెబ్ ఎంపికల ఆధారంగానే సీట్ల కేటాయింపు ఉంటుంది.
- అమలులో ఉన్న మెరిట్, రిజర్వేషన్ల ఆధారంగా విద్యార్థులకు కళాశాలలో సీట్లు కేటాయిస్తారు.
- కేటాయించిన సీటుతో విద్యార్థులు సంతృప్తి చెందితే, వారు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా సీటును ధ్రువీకరించుకోవాలి. నిబంధనల ప్రకారం రుసుమును ఆన్‌లైన్‌లో చెల్లించాలి.
- పొందిన సీటుతో విద్యార్థి సంతృప్తి చెందకపోతే తన సీటు రిజర్వేషన్ కోసం రుసుం (ఆన్‌లైన్ ద్వారా) చెల్లించి తర్వాత, రెండో, మూడో దశల్లో వెబ్ ఎంపికల కోసం వెళ్లవచ్చు.
- రిజర్వేషన్ల కింద సీట్ల కేటాయింపు కోసం తెలంగాణ ప్రభుత్వం మీసేవ ద్వారా జారీ చేసిన కుల ధ్రువీకరణ పత్రం(సీఎన్‌డీ నంబర్, ఉపకులంతో) నమోదు చేయడం తప్పనిసరి.

ఓటమి భయంతోనే బీఆర్ఎస్‌పై ఆరోపణలు

- మల్లాపూర్ జడ్పీటీసీ సంబిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతున్న జడ్పీటీసీ సంబిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

మల్లాపూర్, మే 15: లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్‌పై ఆరోపణలు చేస్తున్నాడని జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2018 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి అర్వింద్ గెలుపు కోసం జీవన్‌రెడ్డి తీవ్రంగా కృషి చేశారని తెలిపారు. అర్వింద్ ఎంపీగా గెలిచిన తర్వాత ప్రజల సమక్షంలో జీవన్ రెడ్డి ఆయనతో అలాయ్ బలాయ్ తీసుకున్నట్లు గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజల నుంచి వచ్చిన ఆదరణను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఓటర్లను పలు రకాలుగా మభ్య పెట్టారన్నారు. బీఆర్ఎస్‌పై జీవన్‌రెడ్డి మరోసారి ఆరోపణలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. సమావేశంలో ఆర్బీఎస్ మాజీ మండలాధ్యక్షుడు జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రమేశ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శరత్‌గౌడ్, మాజీ సర్పంచ్ గంగారెడ్డి, నాయకులు ఆదిరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మల్లాపూర్: వేదికపై గురువులతో పూర్వ విద్యార్థులు

కోరుట్ల: గురువును సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మల్లాపూర్, మే 15: మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు స్థానిక ఓ గార్డెన్స్‌లో బుధవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యా బుద్ధులు నేర్పిన గురువులు రాజం, యుగంధర్, దామోదర్, రాజేందర్, సుమిత్ర, రాజేశ్వర్‌ను ఆహ్వానించి శాలువాలతో సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల, మే 15: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2001- 04 విద్యా సంవత్సరంలో డిగ్రీ చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను ఆహ్వానించి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రసాద్, వెంకయ్య, సంపత్, సురేశ్, వంశీ, కామేశ్వర్, అజ్మత్, సాయిరాం, యాదగిరి, గణేశ్, రజిత, రజినీ, అనూజ, ఉమారాణి, హిమవంతి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్, మే 15: కథలాపూర్ జడ్పీ హైస్కూల్‌లో 2008-09 పదో తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. పాఠాలు చెప్పిన గురువులను ఆహ్వానించి శాలువాలతో సన్మానించారు.

జిల్లాకు వర్ష సూచన

జగిత్యాల టౌన్, మే 15: జిల్లాలో మూడు రోజుల్లో మోస్తారు వర్షం కురిసే అవకాశం ఉందని పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం సాంకేతిక శాస్త్రవేత్త శ్రీలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. కాగా, బుధవారం జిల్లాలో గరిష్ఠ ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్ కాగా, కనిష్ఠ ఉష్ణోగ్రత 26 డిగ్రీల సెల్సియస్ నమోదైనట్లు తెలిపారు.

ఆదర్శ దంపతులను సన్మానిస్తున్న సీనియర్ సిటీజన్లు

కుటుంబ దినోత్సవం

జగిత్యాల, మే 15: జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు ఆదర్శ కుటుంబాలను సన్మానించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ జీఆర్ దేశాయి, జిల్లా కార్యదర్శి విశ్వనాథం, కోశాధికారి ప్రకాశ్ రావు, విజయ్, హన్మంత రెడ్డి, ఎండీ యాకూబ్, అశోక్ రావు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తుల నిరసన

మల్లాపూర్, మే 15: ఓబులాపూర్ గ్రామంలో సర్వే నంబర్ 49లో వన సంరక్షణ సమితికి సంబంధించిన భూ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు బుధవారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, ఈ సర్వే నంబర్‌లో గల భూమిలో ఇరవై ఏండ్ల క్రితం వన సంరక్షణ సమితి ఆధ్వర్యంలో మొక్కలను నాటి అటవీ సంపదను పెంచుతున్నట్లు తెలిపారు. కాగా, గ్రామానికి చెందిన కొందరు సర్వే అధికారితో సదరు భూముల పక్కన ఉన్న రైతులకు సమాచారం ఇవ్వకుండా ఇష్టానుసారంగా సర్వే చేయించినట్లు పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. తహసీల్దార్ వీర్‌సింగ్ వచ్చి విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

జగిత్యాల కలెక్టరేట్/మేడిపల్లి, మే 15: పెండ్లి భరత్‌లో జరిగిన గొడవలో ఓ వ్యక్తిని హత్య చేసిన నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ జిల్లా న్యాయమూర్తి నీలిమ బుధవారం తీర్పునిచ్చారు. మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బీమారం మండల కేంద్రానికి చెందిన అన్నదమ్ములు పూదరి లక్ష్మణ్, పూదరి సతీశ్ గ్రామంలో ఎవరిదైన వివాహం జరిగితే భరత్‌లో డ్యాన్స్ చేస్తుంటారు. కాగా, 2020 డిసెంబర్ 10న జరిగిన ఓ పెండ్లి భరత్‌లో లక్ష్మణ్, సతీశ్ డ్యాన్స్ చేస్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన ఓరుగంటి రాజుతో గొడవ జరిగింది. దీన్ని మనసులో పెట్టుకున్న రాజు అదే రోజు రాత్రి గ్రామ పంచాయతీ భవనం సమీపంలో ఒంటరిగా ఉన్న లక్ష్మణ్‌పై కత్తితో దాడి చేయగా మృతిచెందాడు. సతీశ్ ఫిర్యాదు మేరకు మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. కోర్టులో నేరం రుజువు కావడంతో రాజుకు జీవిత ఖైదుతో పాటు రూ. 5వేల జరిమానా విధిస్తూ జిల్లా న్యాయమూర్తి నీలిమ తీర్పునిచ్చారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

RECRUITMENT

★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

మార్కెట్ యార్డులో దినుసుల కొనుగోలు

జగిత్యాల టౌన్, మే 15: జగిత్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం మక్కలు క్వింటాలుకు రూ. 1890 నుంచి 2015 చొప్పున కొనుగోలు చేసినట్లు మార్కెట్ కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు. ఎంటీయూ 1010 రకం రూ. 1855-1969, జైశ్రీరాం రూ. 2200-2351, నువ్వులు రూ. 11,811-11,811, పెసర్లు రూ. 8889-8889, పసుపు కాడి రూ. 10,100-10,100, పసుపు గోల రూ. 11,200-11,200 చొప్పున కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన పార్టీ శ్రేణులు

సారంగాపూర్, మే 15: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని బుధవారం మండలంలోని రేచపల్లి, లక్ష్మీదేవిపల్లి బీర్‌పూర్ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇక్కడ ఎంపీపీలు కోల జమున, మసర్తి రమేశ్, వైస్ ఎంపీపీ బల్మూరి లక్ష్మణ్ రావు, ఎంపీటీసీ భుక్యా లావణ్య-రాథోడ్, తదితరులున్నారు.

పీహెచ్‌సీని సందర్శించిన ఉపవైద్యాధికారి

సారంగాపూర్, మే 15: మండల కేంద్రంలోని పీహెచ్‌సీని బుధవారం జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ సందర్శించారు. రికార్డులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. దవాఖానకు వచ్చిన రోగులతో మాట్లాడి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు సేవలందించాన్నారు. గురువారం జాతీయ డెంగ్యూ దినోత్సవం ఉండగా, సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారి శివకుమారి, సీహెచ్‌వో కుద్దుస్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ అవార్డుకు జగిత్యాల వాసి ఎంపిక

జగిత్యాల, మే 15: జగిత్యాలకు చెందిన ఎనుగంటి రాజేశ్‌ను బాబూ జగ్జీవన్‌రామ్ నేషనల్ అవార్డుకు ఎంపిక చేసినట్లు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ ఉత్తర్వులు జారీ చేశారు. జూన్ 10న మహారాష్ట్రలోని పూణేలో అవార్డును ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. కాగా, తనకు అవార్డు రావడానికి కృషి చేసిన బీఎస్ఏ జాతీయ అవార్డు సెలక్షన్ కమిటీ సభ్యుడు కాయితి శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాజేశ్‌ను బొల్లారపు రాజయ్య, బొల్లం విజయ్, బండ శంకర్, నకుమల్ల లక్ష్మీనారాయణ, శ్రీరాముల సుదర్శన్, బొల్లం సంపత్, కారంగుల వసంతరావు తదితరులు అభినందించారు.

అక్రమ వెంచర్ల పరిశీలన

- 'నమస్తే' కథనానికి స్పందన

వెంచర్‌ను పరిశీలిస్తున్న డీఎల్పీవో కనకదుర్గ

కొడిమ్యాల, మే 15: అక్రమంగా ప్లాట్లు చేసి విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని డీఎల్పీవో కనకదుర్గ హెచ్చరించారు. మండలంలోని అప్పారావుపేట గ్రామంలో అక్రమంగా వెంచర్లు ఏర్పాటు చేయగా, బుధవారం 'నమస్తే తెలంగాణ'లో 'అక్రమ వెంచర్లు.. ఆదాయానికి గండి' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన డీఎల్పీవో కనకదుర్గ, ఎంపీవో వాసవి, గ్రామ ప్రత్యేకాధికారి చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి స్రవంతి వెళ్లి అక్రమ వెంచర్లు, కట్టడాలను పరిశీలించారు. వెంచర్లలో ఏర్పాటు చేసిన హద్దురాళ్లను తొలగించారు.

లైంగిక దాడి కేసులో నిందితుడికి 25 ఏళ్ల జైలు

జగిత్యాల కలెక్టరేట్, మే 15: కూతురిపై లైంగికదాడికి పాల్పడిన కేసులో నిందితుడికి 25 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ బుధవారం జగిత్యాల జిల్లా కోర్టు జడ్జి నీలిమ తీర్పు ఇచ్చారు. కోర్టు మానిటరింగ్ ఎస్ఐ రాజునాయక్, సీఎంఎస్ టీం తెలిపిన వివరాల ప్రకారం.. కోరుట్ల ఠాణా పరిధిలోని ఓ గ్రామానికి చెందిన ఎల్లాల తుకారాంపై మొదటి భార్యను హత్య చేశాడనే అభియోగంలో కోరుట్ల ఠాణాలో కేసు నమోదైంది. మొదటి భార్య మృతిచెందిన తర్వాత తుకారాం రెండో వివాహం చేసుకోగా కూతురు జన్మించింది. 2022 అక్టోబర్ 14న రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న కూతురిపై తుకారాం లైంగికదాడి చేశాడు. చిన్నారి అరవడంతో తల్లి నిద్రలోంచి లేచి అఘాయిత్యాన్ని చూసింది. విషయాన్ని బయటకు చెబితే ఇద్దరిపై పెట్రోల్ పోసి చంపుతానని బెదిరించాడు. అయితే, వారు రెండు రోజుల తర్వాత తుకారాం మొదటి భార్య కొడుకు మహేశ్‌కు విషయం చెప్పారు. దీంతో ఆయన తుకారాంపై అక్టోబర్ 18, 2022న కోరుట్ల ఠాణాలో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ సతీశ్ పోక్సో కేసు నమోదు చేశాడు. అప్పటి కోరుట్ల సీఐ రాజశేఖర్‌రాజు కేసు దర్యాప్తు చేపట్టారు. కోర్టు డ్యూటీ పోలీసులు సాక్షులను బధవారం కోర్టులో ప్రవేశపెట్టగా, పోక్సో కోర్టు ఇన్‌చార్జి పీపీ మల్లికార్జున్ వాదనలు వినిపించారు. నేరం రుజువు కావడంతో నిందితుడికి 25 ఏళ్ల కఠిన జైలు శిక్ష, రూ. 10 వేల జరిమానాతో పాటు బాధిత బాలికకు రూ. 3 లక్షల పరిహారం చెల్లించాలని జిల్లా జడ్జి నీలిమ తీర్పునిచ్చారు. నిందితుడికి శిక్ష పడేలా చేసిన అప్పటి సీఐ ప్రస్తుత మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖరరాజు, ఎస్ఐ చిర్ర సతీశ్, సీఎంఎస్ ఎస్ఐ రాజునాయక్, సీఎంఎస్ కానిస్టేబుళ్లు కిరణ్, రాజు, కోర్టు కానిస్టేబుల్ నీల నాయక్‌ను జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అభినందించారు.

లక్ష్మీనరసింహస్వామి కల్యాణానికి ఎమ్మెల్యే హాజరు



కథలాపూర్: గంభీర్‌పూర్‌లో బీరప్ప ఉత్సవాల్లో పాల్గొని పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, నాయకులు

మేడిపల్లి, మే 15: మేడిపల్లి మండలం మాచాపూర్ గ్రామంలో బుధవారం శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. స్వామి వారిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నాయిని మమత, రవిగౌడ్, మాజీ సర్పంచులు కుందూరి బాలరాజు, సాన నరేశ్, నాయకులు ఏనుగు రమేశ్‌రెడ్డి, సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, సాయిని గంగారెడ్డి, ఒడ్డె రాంరెడ్డి, పీ లక్ష్మణ్, సాన వెంకటి, అయిల్నేని గంగారావు, ఆలయ కమిటీ, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప ఉత్సవాలకు..

కథలాపూర్, మే 15: గంభీర్‌పూర్ గ్రామంలో బీరప్ప జాతర ఉత్సవాలు నిర్వహించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేను ఉత్సవాల నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. ఇక్కడ నాయకులు తొట్ల అంజయ్య, పులి హరిప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పెగడపల్లి, మే 15: మండల కేంద్రంలోని కస్తూర్బాలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేకాధికారి సునీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు సెల్ నంబర్ 93467 04232, 81251 27983లో సంప్రదించాలని కోరారు.

కలెక్టర్‌కు వినతి

కొడిమ్యాల, మే 15: జగిత్యాల జిల్లాలో పూర్తి స్థాయి ఎంఈవోలను నియమించాలని కలెక్టర్‌కు బుధవారం ఆర్‌టీఐ జిల్లా అధ్యక్షుడు అక్కపల్లి రవీందర్ వినతి పత్రం అందజేశారు. జిల్లాలో 18 మండలాలు ఉండగా మూడు, నాలుగు మండలాలకొక ఎంఈవో విధులు నిర్వహిస్తున్నట్లు విన్నవించారు. వెంటనే పూర్తి స్థాయిలో ఎంఈవోలను నియమించాలని కోరారు.

'ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలి'

జగిత్యాల టౌన్, మే 15: ఉపాధ్యాయులపై లాఠీఛార్జి చేయించిన నారాయణఖేడ్ ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తిరుకోవేల శ్యామ్ సుందర్, అంబటి భూమేశ్వర్ డిమాండ్ చేశారు. నిబంధనల ప్రకారం టీఏ, డీఏ చెల్లించాలన్నందుకు ఉపాధ్యాయులపై పోలీసులు లాఠీఛార్జి చేయడాన్ని ఖండించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

వడదెబ్బతో ఒకరి మృతి

కోరుట్ల రూరల్, మే 15: మండలంలోని జోగినిపల్లి గ్రామానికి చెందిన బూరుగుల భూమయ్య(62) వడదెబ్బతో మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం... భూమయ్య రోజువారీగా మంగళవారం గొర్రెలను మేపేందుకు ఉదయం వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చాడు. అర్ధరాత్రి అస్వస్థతకు గురై మృతి చెందాడు.

పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

వెల్గటూర్, మే 15: బీఆర్ఎస్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు సింహాచలం జగన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజారాంపల్లి ఎంపీటీసీ మల్లేశం, మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోరుట్ల, మే 15: పట్టణంలోని కల్లూరు రోడ్డు సబ్ స్టేషన్‌లో గురువారం మరమ్మతులు చేపడుతున్నందున పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్-1 ఏఈ శ్యాం ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్-5 పరిధిలోని భీమునిదుబ్బ, హాజీపుర, సాయిరాంపుర కాలనీ, సాయిబాబా ఆలయం, మాదాపూర్ కాలనీ, వెంకటసాయి నగర్, పాలిటెక్నిక్ కళాశాల ప్రాంతాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

జగిత్యాల, మే 15: పట్టణంలోని 11 కేవీ మోతే రూరల్ ఫీడర్ పరిధిలోని ప్రాంతాలకు గురువారం ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఏఈ దొంతి శ్రీధర్ తెలిపార